# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 283 పేజీలు - 6 మంగళవారం 03 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




# వరదలపై రేవంత్ సమీక్ష..

● బాధితులను అదుకోవాలని ఆదేశం..
● జాతీయ విపత్తుగా ప్రకటించండి...
ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి.. విపత్తు పరిశీలనకు రావాలని విన్నపం ● మరణించిన వారి కుటుంబాలకు పరిహారం రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు ● పాడి పశువులకు రూ.30 వేల నుంచి రూ.50 వేలకు,మేకలు, గొర్రెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేలకు పెంపు
● తక్షణ సహాయ చర్యలకు ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్లకు రూ.5 కోట్లు ● ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో పోలీసు సిబ్బందికి శిక్షణ ● భారీ వర్షాలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/సూర్యాపేట/ఖమ్మం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. “పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తాం” అన్నారు.**వరద సమయంలో బురద రాజకీయాలా?...** “ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగింది. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరాం. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్తారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు

వివరాలు 2లో


# అప్పట్లో భాజపాను ఎగతాళి చేశారు: ప్రధాని మోదీ



**తొలి అక్షరం/దిల్లీ,సెప్టెంబర్ 2 :** పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం విషయంలో విపక్షాలపై ప్రధాని మోదీ మరోసారి విమర్శలు గుప్పించారు. అంతర్గత ప్రజాస్వామ్యం లేకుంటే ఏం జరుగుతుందో కొన్ని పార్టీలను చూస్తే తెలుస్తుందన్నారు.భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన.. వినూత్నంగా ఆలోచించి సరిహద్దు గ్రామాలను కాషాయ పార్టీకి కోటలుగా మార్చాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.లోక్‌సభలో ఇద్దరు ఎంపీల నుంచి మొదలైన భాజపా ప్రస్థానాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భాజపా, అంతకుముందున్న జనసంఘ్‌ను ప్రత్యర్థులు ఎగతాళి చేశారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న భాజపా.. దేశ రాజకీయ సంస్కృతిని మార్చేందుకు చాలా కృషి చేసిందన్నారు. దేశమే తొలి ప్రాధాన్యం, ప్రజల సంక్షేమం వంటి సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంతోనే పార్టీ ఈ స్థాయికి చేరుకోగలిగిందని తెలిపారు.పదేళ్ల క్రితం దేశంలో చోటుచేసుకున్న కుంభకోణాల గురించి ప్రస్తుత తరానికి అవగాహన లేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందుకే 18-25ఏళ్ల యువత లక్ష్యంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయించాలన్నారు. కేవలం సభ్యత్వాన్ని పెంచుకోవడం కోసమే ఈ కార్యక్రమం కాదని, పార్టీ సిద్ధాంతాలతో అనేక మందికి చేరువ కావడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. దిల్లీలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్ తదితరులు హాజరయ్యారు. తొలి సభ్యత్వ రశీదును ప్రధాని మోదీకి అందజేసినట్లు జేపీ నడ్డా వెల్లడించారు.

# రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే


● చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్ అయిన వారికి రూ. 5 లక్షలు
● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్




# జిల్లాల్లో భారీ వర్షాలు స్కూళ్లకు సెలవులపై కీలక ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**తెలంగాణలోని దాదాపు 11 జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.రానున్న 24 గంటలలో భారీ వర్షాలు కురిసే హెచ్చరికలున్న 11 జిల్లాలైన ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమరంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపెల్లి, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల్లో వరదల పరిస్థితి, పునరావాస, సహాయక చర్యలను సమీక్షించారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురిసే అవకాశమున్న ఈ జిల్లాల కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా

వివరాలు 2లో



# స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో భారీ ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :**ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. స్మితా సబర్వాల్ పై వేసిన పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది. స్మితా సబర్వాల్ ఐఏఎస్ సెలక్షన్స్‌పై దివ్యాంగుల విషయంలో చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. ఆమె దివ్యాంగులు ఐఏఎస్‌ను ఎంపిక చేయడం ఎందుకని ఎక్స్‌లో ప్రశ్నించారు. అత్యవసర పనుల్లో వారు విధుల్లో పాల్గొనలేరని స్మితా సబర్వాల్ అన్నారు. అయితే దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆమె దివ్యాంగులను మానసికంగా దెబ్బతీస్తుందా చేసిన కామెంట్స్ పై చర్యలు తీసుకోవాలని పిటీషన్‌లో కోరారు. స్మితా సబర్వాల్ పై వేసిన పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది.ఆమెకు భారీ ఊరట దక్కింది.



# వరద పరిస్థితి కలచివేస్తోంది..

**- తెలుగు రాష్ట్రాలకు వెంకయ్యనాయుడు విరాళం**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులు తనను తీవ్రంగా కలచివేశాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ఇక్కడి పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో ఇప్పటికే మాట్లాడినట్లు ప్రధాని తనతో అన్నారని, సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు తెలిపారు. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి చెరో రూ.5లక్షల చొప్పున విరాళాన్ని ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె విడివిడిగా చెరో రూ.2.5లక్షల చొప్పున అందజేశారని ఆయన వెల్లడించారు.

# భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్సులు రద్దు



## పర్యటనలో బైక్ స్కిడ్.... మంత్రి పొంగులేటికి స్వల్ప గాయాలు



**తొలి అక్షరం/ఖమ్మం,సెప్టెంబర్ 2 :** ఖమ్మం జిల్లా మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. జలగంనగర్, కేబీఆర్ నగర్, టెంపుల్ సిటీ, నాయుడుపేట వరద ముంపు బాధితులను పరామర్శించారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలోని వరద బాధితులను పరామర్శించడానికి టు వీలర్‌పై వెళ్లారు.బైక్ ఒక్కసారిగా స్కిడ్ అయి పడిపోయారు. వెంటనే ఆయనను భద్రతా సిబ్బంది క్యాంప్ ఆఫీస్‌కు తరలించి ఫస్ట్ ఎయిడ్ చేశారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొన్నం...





**తొలి అక్షరం/హుస్నాబాద్,సెప్టెంబర్ 2:** హుస్నాబాద్ పట్టణంలో వరద ప్రభావితం అవుతున్న పలు కాలనీలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్..భారీ వర్షాలు కురుసినప్పుడు హుస్నాబాద్ పట్టణానికి వరద తాకిడి తగ్గించడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ..హుస్నాబాద్ కి వరద లేకుండా ఉండడానికి పోతారం రోడ్డు , పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్మశాన వాటిక ,మార్కెట్ యార్డు తదితర ప్రాంతాల ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వరద రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.పాల్గొన్న మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ,ఇతర ముఖ్య నేతలు ,అధికారులు..

## హైదరాబాద్-విజయవాడ మార్గంలో మళ్లీ మొదలైన వాహనాల రాకపోకలు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** హైదరాబాద్-విజయవాడ మార్గంలో రాకపోకలు మళ్లీ మొదలయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఐతవరం వద్ద జాతీయ రహదారిపై వరద పోటెత్తడంతో అధికారులు వాహనాల రాకపోకలను నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా నందిగామ మండలంలో మున్నేరు వాగుకు వరద తగ్గడంతో అధికారులు వాహనాల రాకపోకలకు అనుమతించారు. ఐతవరంలో నిలిచిన వాహనాలను పోలీసులు దగ్గరుండి పంపించివేస్తున్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై దాదాపు 30 గంటల తర్వాత వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా గరికపాడు వద్ద కొత్త వంతెనపై నుంచి వాహనాల రాకపోకలు సాగుతున్నాయి.వాహనాలను వంతెనపై నుంచి నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాల నేపథ్యంలో సూర్యాపేట, ఖమ్మం వైపు రెండుచోట్ల వాహనాల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాదాపు 30 గంటల పాటు తెలుగు రాష్ట్రాల మధ్య ఆయా మార్గాల్లో సంబంధాలు కట్టయ్యాయి. దాంతో ఆర్టీసీ బస్సులు, కార్లు, లారీలు నిలిచిపోయాయి. తెలుగు రాష్ట్రాల మధ్య 1400కుపైగా ఆర్టీసీ బస్సులు రదయ్యాయి. ఖమ్మం, విజయవాడ, మహబూబాబాద్ మార్గాల్లో వెళ్లే బస్సులను రద్దు చేశారు. పలు వాహనాలను హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా మళ్లించారు.



# కడెం ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ శ్రీధర్ బాబు

**- భారీ వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి**

**- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**తొలి అక్షరం/నిర్మల్,సెప్టెంబర్ 2:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి కడెం ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు లోని వరద నీరు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వర్షాల



కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు శిథిలా వస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలోని ఖానాపూర్, దస్తురాబాద్, పెంబి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులో వాగుల సమీపంలోకి ప్రజలు వెళ్లకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్, డి ఆర్ ఓ భుజంగరావు, ఆర్డిఓ లు రత్న కళ్యాణి కోమల్ రెడ్డి, డిఎస్పి గంగారెడ్డి, పోలీసు రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్సులు రద్దు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొ డుతున్నాయి. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులను రద్దు చేయాలని అధికారులు నిర్ణయించారు.నిన్న రాత్రి వరకు 877 బస్సులను తెలంగాణ ఆర్టీసీ రద్దు చేసింది. ఈరోజు సోమవారం ఉదయం నుంచి 570 బస్సులను రద్దు చేశారు. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ , మహబూబ్‌బాద్ వైపుగా వెళ్ళే రోడ్లన్నీ జలమయం అవ్వడంతో బస్సు రూట్‌లన్ను పూర్తిగా బంద్ చేశారు.వరద ఉధృతి తగ్గిన తర్వాత మళ్ళీ బస్సులను నడుపుతామని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారిమళ్లించారు.ఖమ్మం జిల్లాకు యధావిధిగా బస్సులను ఆర్టీసీ నడుపుతోంది.నేడు కూడా అతిభారీ వర్షాలు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ ప్రకటించింది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో





ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్రలోని విదర్భలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విదర్భకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ,తెలంగాణ, గుజరాత్ అస్సాం మేఘాలయలో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వెస్ట్ మధ్యప్రదేశ్, మరాఠవాడ, తెలంగాణ , గుజరాత్, అస్సాం, మేఘాలయకు ఐఎండీ ఆరంజ్ అలర్ట్ జారీ చేసింది.అటు రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నా యి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు..

## బెదిరింపులతో బలవంతపు వసూళ్లకు పాల్పడిన వ్యక్తి అరెస్టు:



**తొలి అక్షరం/కోరుట్ల, సెప్టెంబర్ 2:** కోరుట్ల సర్కిల్ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల సీ.ఐ బి సురేష్ బాబు వివరాలు తెలుపు తూ కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన సుందరగిరి లక్ష్మీ నరసయ్య వయస్సు 40 సంవ త్సరాలు అనునతను గత పది రోజుల నుండి కోరుట్ల పట్టణానికి చెందిన దాసరి రాజశేఖర్ కు నిందితుడు వివిధ ఫోన్ నెంబర్ల ద్వారా ఫోన్ చేస్తూ నీవు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నావు కనుక నీవు కోటి రూపాయలు ఇవ్వాలని ఫోన్ కాల్స్ చేస్తూ బెదిరిస్తూ చివరకు 10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపుతానని బెదిరింపులకు గురి చేయుచు 31-8-2024 రోజున సాయంత్రం రాజశేఖర్ కు చెందిన టీవీ సర్వీసింగ్ సెంటర్ కు వచ్చిన నిందితుడు అక్కడ ఉన్న రాజశేఖర్ ను కత్తితో పొడిచి చంపుతానని తాను అడిగిన 10 లక్షలు రెండు రోజుల్లో సిద్ధం చేసుకోమని హెచ్చరించి వెళ్లిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సిఐ సురేష్ బాబు స్థానిక ఎస్సై ఎస్. శ్రీకాంత్ మరియు సిబ్బంది పురుషోత్తం, ఎల్లయ్య , శ్రీనివాసులు నిందితుడు లక్ష్మీ నరసయ్య ను రాజశేఖర్ కు చెందిన ఎస్ఎంటివి సర్వీసింగ్ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది అతని వద్దనుండి ఒక సెల్ ఫోన్ ఒక కత్తి మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి సోమవారం రిమాండ్ గురించి కోర్టునకు తరలించనైనది.నిందితుడిని పట్టుకోవడంలో కృషిచేసిన సిబ్బందిని మెట్ పల్లి డిఎస్పి శ్రీ ఉమామహేశ్వరరావు అభినందించడం జరిగినది. అదేవిధంగా ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకొవడం జరు గుతుంది. గతంలో ఇదేవిధంగా అక్రమ వసూళ్లకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదుచేసి జైలుకు తరలించడమైనది అని హెచ్చరించడం జరిగింది.

## జిల్లాల్లో భారీ వర్షాలు స్కూళ్లకు సెలవులపై కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాలు కురుస్తున్నందున, రానున్న భారీ వర్షాల వలన పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశముందని పోలీసు తదితర శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయించుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్‌కు 31 సభ్యులు, నాలుగు బోట్లు ఉన్న ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని తెలిపారు.ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నుండి ప్రస్తుతం 20000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, ఈ నీటి పరిమాణం ఎక్కువైతే నేడే పరీవాహక ప్రాంతాల్లో తగు ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని తెలియజేశారు.మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుండి వచ్చే నీటి పరిమాణాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకొని తగు జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. కల్వర్టులు, వాగుల వద్ద సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో జాయింట్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని అన్నారు. ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్న తమను సంప్రదించాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టరేట్‌లలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లు 24 / 7 పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో ఎస్పీలు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి క్రేన్‌లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపామన్నారు..

# వరదలపై రేవంత్ సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

చేయడం సరికాదు" అని మండిపడ్డారు.**ఇంతటి వరద ఎన్నడూ చూడలేదు: డిప్యూటీ సీఎం భట్టి...** "నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఇంతటి వరద చూడలేదు. వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రాణ నష్టనివారణ చర్యలు తీసుకున్నాం. ఉమ్మడి ఖమ్మం జిల్లా యంత్రాంగం ప్రాణాలు పెట్టి శ్రమించారు. వాతావరణం అనుకూలించక హెలికాప్టర్లు అందుబాటులోకి రాలేదు. సీఎం తాత్కాలిక నష్ట పరిహారం ప్రకటించారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకుంటాం" అని హామీ ఇచ్చారు.**రాజకీయాలకు ఇది సమయం కాదు..: మంత్రి పొంగులేటి...** "మున్నేరు పరివాహక ప్రాంతంలో ఇంత వరద ఎప్పుడూ చూడలేదు. వరదలకు రూ.వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. సీఎం కేంద్రం సాయం కోరదా మన్నారు. ప్రతిపక్షాలు చేతనైతే మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపత్కర పరిస్థితుల్లో రాజకీయా లు చేయొద్దు" అని హితవు పలికారు. **24 గంటల్లో పునరుద్ధరణ పనులు పూర్తి: మంత్రి తుమ్మల...** "మున్నేరు పరివాహక ప్రాంతంలో అతి తక్కువ సమయంలో 46 సెం.మీ వర్షం కురిసింది. 24 గంట ల్లో ఖమ్మంలో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తాం. అన్ని శాఖ సమన్వయంతో సహాయక చర్యలు చేప ౘడతాం. బాధితులు కుదుటపడేంత వరకు అధికార యంత్రాంగం శ్రమించాలి" అని సూచించారు.

# రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే

**● చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి ఇండ్లు కోల్పోయి, డ్యామేజ్ అయిన వారికి రూ. 5 లక్షలు ● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కేటీఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేవలం రూ. 5 లక్షలు నష్టపరిహారం ప్రకటించడం అన్యాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డినే వరదల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు పరిహారం అందిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు. మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించండి. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే అంతకన్నా మోసం మరొకటి ఉండదు, ముఖ్యమంత్రి గారు అని కేటీఆర్ పేర్కొన్నారు.**బాధితులకు 5 లక్షల సాయం..** అదే విధంగా, వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన, డ్యామేజ్ అయిన వారికి రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు సాయం చేస్తామని చెప్పారు. ఆ హామీని కూడా నెరవేర్చండి. ప్రభుత్వం అసమర్థత, చేతగానితనం, ముందస్తు ప్రణాళిక లేకపోవడం కారణంగానే ప్రాణనష్టం జరిగింది. ఇకనైనా ప్రజల ప్రాణాలు రక్షించేందుకు చర్యలు చేపట్టి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు భరోసా కల్పించండి అని కేటీఆర్ సూచించారు.

## నిండా మునిగారు... రైతన్నలను ఆదుకోండి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 2 :** వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నారు సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు.. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని హరీష్ రావు ఎమోషనల్ ట్వీట్ చేశారు.ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు,కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడం పై సంపూర్ణంగా



దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని, వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునర్దరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని, ఆహారం నీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## నేడు రాష్ట్ర రెవెన్యూ మంత్రితో కలిసి పర్యటించనున్న ఎంపీ రఘురాం రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్2:** వరద ప్రభావిత ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం పర్యటించనున్నారు.రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఉదయం 7.30 గంటల నుంచే పాలేరు నియోజకవర్గం లోని ప్రాంతాలను సందర్శిస్తారు. తొలుత ఖమ్మం రూరల్ మండలం మేధా కళాశాల వద్ద స్థానికులను కలుస్తారు.ఆ తర్వాత నాయుడుపేట, జలగం నగర్, పెద్ద తండా,రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, దానవాయి గూడెం,రామన్న పేట,తీర్థాల, కస్నాతండాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను ఎంపీ రఘురాం రెడ్డి కలుసుకుంటారు.అనంతరం తిరుమలాయపాలెం మండలం,కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన కొనసాగుతుంది.అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పి వారికి ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయం ఇవ్వనున్నారు.

## భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న వరి,పత్తి ఇతర పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి పీ.వాహిని



**తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్2:** దంతాలపల్లిలోని సోమవారం పలు గ్రామాలు దంతాలపల్లి, గున్నేపల్లి, కుమ్మరి కుంట్ల, పెద్దాముప్పారం, మరియు తూర్పు తండ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న వరి, పత్తి, ఇతర పంట లను పరిశీలించిన వ్యవసాయ అధికారి పీ వాహిని, ఏ ఈ ఓ దీక్షిత్ మండలం లో సుమారు 250 ఎకరా లపైగ వరి, 50ఎకరాల పైగా పత్తి పంట నీట మునిగిందని ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని వారు తెలిపారు.

## జనం గుండె చప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ నాయకులు వెన్నెబోయిన వెంకటరమణ**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్2:** ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు, జనం గుండెల్లో గూడు కట్టుకొని నిత్యం ప్రజా పూజలు అందుకుంటున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ నాయకులు వెన్నెబోయిన వెంకటరమణ కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం బచ్చోడు గ్రామంల లోని వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బచ్చోడు లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెన్నెబోయిన మాట్లాడుతూ జలయజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడని సర్కార్ పాలనలోనే కాదు. స్నేహంలోనూ, సాయంలోనూ వై.ఎస్. రాజశేఖరరెడ్డిది ఓ అరుదైన వ్యక్తిత్వం అని కొనియాడారు. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం ఆయన పేరని, జనహృదయ విజేత వైఎస్ 2009లో అకాల మరణం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని కుదిపివేసిందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఉచిత కరెంటు, ఉచిత బియ్యం లాంటి ఎన్నో సేవా పథకాలను ప్రజల ముందుకు తెచ్చి అపర భగీరథుడుగా ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ వెంకట్రావు గుజ్జ రాంబాబు కోడి ఎలమంచి ఏ ఉపేందర్ వెన్నబోయిన రేణుకలు పాల్గొన్నారు.



## భాజప నెక్కొండ మండల అధ్యక్షుడుగా నాయిని అశోక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్2:** భారతీయ జనతా పార్టీ నెక్కొండ మండల అధ్యక్షుని గా నాయిని అశోక్ ఏకగ్రీవగాఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కి,జిల్లాప్రధాన కార్యదర్శి,గోగుల రాణా ప్రతాపరెడ్డి కి,కంటెస్టడ్ ఎమ్మెల్యే.పుల్లారావుకి,నర్సంపేట కన్వీన ర్ నరసింహారావుకి,జిల్లా ఉపాధ్య క్షులు రేసు శీను కి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడంజరిగింది అదే విధంగా మండలంలోని వివిధ మోర్చాలలో ఇంతకుముందు పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి,నామీద నమ్మకం పెట్టుకుని నాకు ఈ బాధ్యత రావ డం లో తోడ్పడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేస్తున్నాను అన్నారు..అలాగే తనపై పెట్టుకున్న నమ్మకా నికి శక్తి వంచన లేకుండా శ్రమించి నెక్కొండ మండలంలోభారతీయ జనతాపార్టీ అభివృద్ధికి తోడ్పడు తానని తెలియజేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలోగడ్డం,ఆంజనేయులు,తడక అశోక్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగం సాగర్,జిల్లా కార్యవర్గసభ్యులుసింగారపు సురేష్,కనపర్తి సతీష్ రావు,అంబల రాం గోపాల్,సొంటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి కి సీనియర్ నాయకులు కాసుల రత్న య్య,శ్రీరంగం శ్రీనివాస్,సింగారపు శ్రీరా ముల,తాళ్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యోయ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- సరదాగా బెత్తంతో దెబ్బలు తిన్న పూర్వ విద్యార్థులు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్2:** నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక విద్యోదయ హై స్కూల్ లో 2002-2003 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థానిక విద్యోదయ హై స్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఆరోజు మీరు మాకు చెప్పిన విద్యాబోదినే ఈరోజు మేము ఈ విధంగా ఉన్నత స్థానాల్లో ఉండేటట్టు చేసిందని అన్నారు గత స్మృతులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఉపాధ్యాయులతో మమేకమయ్యారు 22 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయులు పిల్లలను చదవని వారిని, వినని వారిని బెత్తంతో ఏ విధంగా కొట్టారో పిల్లలు మళ్లీ గుర్తు చేసుకుంటూ అదే విధంగా ఉపాధ్యాయులతో బెత్తంతో కొట్టించుకొని వారి ఆనందాన్ని పంచుకొని,గురువులను శాలువాతో సత్కరించిజ్ఞాపకనుఅందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ చల్లా నాగార్జున రెడ్డి-పారిజాతం,రమేష్,కోటి, పూర్ణచందర్,రవి, రవీందర్. విద్యార్థులు రమేష్, వేణు, రాజుయాదవ్,అనిల్,రాకేష్,దీప్తి,అనిత,స్వాతి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- రావిరాలలో వైద్య శిబిరాను సందర్శించిన మంత్రి సీతక్క**





**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబరు2:** వైద్యశిబిరాలను సద్వినియోగంచేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క గ్రామస్తులకు సూచించారు.సోమవారం మండలంలోని రావిరాల గ్రామంలో శ్రీరామగిరి పల్లెపకృతి దవాఖానఆధ్వర్యంలోవైద్య శిబిరం నిర్వహించారు.సీతక్క మాట్లాడుతూ పకృతి విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపట్ల అవగాహన కల్పిస్తూ చర్యలు చేపట్టాలని కోరారు. వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించిఅవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, వైద్యాధికారి డాక్టర్ నందనదేవి, డాక్టర్ వెంకన్న,పిడీఎంఓటి.సరిత ఎం ఎల్ హెచ్ పి ,వినిత,మంగమ్మ, శ్రీరామ్, సహీన్ సుల్తానా,వసంత యశోదమ్మ , ఏఎన్ఎం రామనరసమ్మ ,ముగ్ధల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి సబ్ స్టేషన్‌ను సందర్శించిన సిఎండి వరుణ్ రెడ్డి

**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్2:** గతరెండు రోజులుగా రాష్ట్రములో కురుస్తున్న భారీవర్షాల కారణంగాపలుచోట్లస్తంబాలువిరిగిపడడం,నియంత్రికలునీటిలోమునిగిపోవడం,ఇన్సులేటర్లుదెబ్బతినడ ంవలనవిద్యుత్అంతరాయాలుతీవ్రంగాజరగడం.దృష్టాటిజిఎన్పీడీసీఎల్సీఎండీకర్నాటివరుణ్.రెడ్డిర్సంపే టలోనిచెన్నారావుపేటమండలంలోనిఉప్పరపల్లి33/11కేవీఉపకేంద్రాన్నిసందర్శించినారు. ఈ సందర్బంగా సీఎండ ీకర్నాటివరుణ్. రెడ్డి మాట్లాడుతూ విద్యుత్, సరఫరాఎక్కడ అంతరాయాలు లేకుండాయుద్ధప్రాతిపదికనపున్నరుద్ధరణపనులుచేపట్టాలనిఎక్కడఅంతరాయాలుఉండకూదనిఆదేశాలు జారీచేసారు.విద్యుత్.సామాగ్రిసరిపడాఅందుబాటులోఉందని.24/7క్షేతస్థాయిలోవిద్యుత్తుసిబ్బందిఅధిక ారులుఅందరుఅందుబాటులోఉండిసేవలనందించాలనిఅన్నారు.వినియోగదారులు విద్యుత్ పట్లజాగ్రత్త వహించాలని విద్యుత్, స్తంభాలు,ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోరాద్దన్నారు. స్వీయ నియంత్రణ ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లో స్వయంగా విద్యుత్ మర మ్మతులు చేప్పట్టరాదని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట.డీ.ఇ. ఇ .శ్రీధర్,ఏ ఇ ఇ లక్ష్మణ్,నెక్కొండ మండ లఏ.డి ఇ దుర్గం.మల్లేశం చెన్నారావుపేట ఏ.ఇ జోగానంద్ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- తెలుగు రాష్ట్రాల్లో గర్వించదగ్గ నాయకుడు పవన్ కళ్యాణ్**

**- నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్**




**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్2:** నర్సంపేట నియోజకవర్గం లోని జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట్ రోడ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివ కోటి యాదవ్ కార్యకర్తలు,ముఖ్య నేతల సమక్షంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా కార్యకర్తలకు విందుభోజనాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.జనసేనముఖ్య నేతలు ఓర్సురాజేందర్, గంగులరంజిత్, బొబ్బపృథ్వీరాజ్, ఉడుగుల క్రాంతి,షేక్ హుస్సేన్, అరుణ్,కృష్ణ,కార్తీక్,లహరి,మిలాన్,నాగరాజు, రవి,కుమార్, రాజు, ముబీన్,వివిధ గ్రామాల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి అస్తవ్యస్తంగా మారిన చిన్న కోర్పోల్ సూరిపల్లి ప్రధాన రహదారి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్2:** నెక్కొండ మండల పరిధిలోనిప్రధాన రహదారి సూరిపల్లి మరియు చిన్నకోర్పోల్ గ్రామాల్లో శనివారం కురిసిన భారీ వర్షానికి చిన్నకోర్పోల్ నుండి సూరిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు వరదతో కోతకి గురి కావడం జరిగింది. సూరిపల్లి గ్రామానికి చెందిన రెండు చెరువులు భారీ వరదతో మత్తడి పోయడం ద్వారా రోడ్డు కొట్టుకుపోయింది.గ్రామస్తులు మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇదొక్కటే రహదారి ఉండటం వాహనదారులు చాలా ఇబ్బందిగా మారింది. స్కూలు పిల్లలు పాఠశాలకు వెళ్లాలన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరియు రైతులకు ఏకైక రహదారి మార్గం ఇదే కనుక త్వరితగతిన ప్రభుత్వం చొరవ తీసుకొని మరమ్మత్తు చేసి వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు కోరడమైనది.

## భారీ వర్షాలపై కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్2:** పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం పర్వతగిరి ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ....భారీ వర్షాలు పడుతున్నాయి కాబట్టి ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలు తెగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, ఓటరు లిస్ట్ హౌస్ వారిగా, వార్డు వారిగా త్వరగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు . అలాగే గ్రామాల్లో మిగిలిన ప్లాంటేషన్స్ అన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**- ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్2:** పర్వతగిరి మండల కేంద్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఉత్సవాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ, 108, ఇందిరమ్మ ఇల్లు ఆరోగ్యశ్రీ, మండలానికి మోడల్ స్కూల్ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రీఎంబర్స్మెంట్ భారీ ప్రాజెక్టులు చేసి రైతులకు ప్రజలను ఆదుకునే కాంగ్రెస్ పార్టీ అని రాజశేఖర్ రెడ్డి నిరూపించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు ఏ విదంగా అందించాలో అధికారులతో చర్చించి ప్రత్యేక శ్రద్ధ వహించి అరులైన వారికి పథకాలు అందే విధంగా కృషి చేశారు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని జిల్లాన్ని మండల గ్రామస్థాయి మొదలుకొని అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, సునీల్ రావు జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొట్ల మహేంద్ర, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు,జడ్పీ కో ఆప్షన్ మాజీఎండి సర్వర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ మండల మైనారిటీ షేక్ సుల్తానా, మహమ్మద్ అలీ, దారం పూర్ణచందర్, చనవల నరసయ్య,బూత్ కన్వీనర్ పోకల శంకర్, భాస్కర్ నాయక్, చింతపట్ల అజయ్ రావు, మంద రవి, బిల్ నాయక్, చౌద రాగవులు, చల్ల వెంకన్న, నాగయ్య, యూత్ లీడర్స్, వంగ సాయికృష్ణ, క్రాంతి, సుధాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలని ఆర్డీవో కు వినతిపత్రం

**- బీసీ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్2:** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి నర్సంపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42% శాతం బీసీలకు పెంచాలని వినతి పత్రాన్ని ఏఓ శ్రీనివాస్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లు అత్యధిక జనాభా ఉన్నా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన బీసీ లను గుర్తించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కలు తేల్చాలని మేము ఎంతో ఉన్నామో మా లెక్కలు లెక్కించాలని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. జనాభా దామాషా ప్రకారం కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 2023 ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని అన్నారని అన్నారు. జనవరిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఢిల్లీలో రాహుల్ గాంధీని కలవడం జరిగిందని అదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన తర్వాత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి జీవో నెంబర్ 26ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ 150 కోట్ల బడ్జెట్ ను కూడా కేటాయించిందని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారమే బీసీలకు స్థానిక సంస్థలలో 42% శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డ్యాగల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్ చారి, బండారి సుమంత్, గోపగాని శోభన్ బాబు దూపటి సుమన్ బీసీ నాయకులు ఆబోతు రాజు యాదవ్, మచ్చిక రాజు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి ఓడపెల్లి రమేష్, కొమ్మ శ్రీకాంత్, గాండ్ల శ్రీనివాస్, మర్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్, మదూరి సుభాష్ గౌడ్, బేతి భాస్కర్, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

---

## బాధితులను ఆదుకోవడమే తక్షణ కర్తవ్యం..

**- రావిరాల వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ**

**- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్ 02:** వరద బాధితుల ఆదుకోవాడమే తక్షణ కర్తవ్యం గా తమ ప్రభుత్వ బాధ్యతని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలం లోని రావిరాల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులను గ్రామాల్లో వరదదాటికి గురైన బాధితులకు నిత్యావసర వస్తువులు,దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముందుంట్టుందని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమముల రేవంత్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించి నష్ట పోయిన ప్రతి కుటుంబానికి ఆదుకుంటారాన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మా రెడ్డి. మాజీ జిల్లా రా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి. నాయకులు జిల్లా రాచ వెంకట్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు బండపల్లి కృష్ణ, జిలకర్ర యాలద్రి రేఖ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అల్లాడుతున్న పట్టించుకోని పంచాయతీరాజ్ శాఖ

**- మండల వ్యాప్తంగా శానిటేషన్ కరువు - దోమలతో విష జ్వరాలు విజృంభిస్తున్న పట్టింపు లేని పంచాయతీరాజ్ శాఖ - ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి - కెవిపిఎస్ యాకూబ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్2:** రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్న పట్టించుకోవాల్సిన పంచాయితీ రాజ్ శాఖ అధికారులు నిద్ర అవస్థలోఉన్నారని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ విమర్శించారు. మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి చెరువు కుంటలు తెగ వరదలు వచ్చి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే పట్టించుకోవాల్సిన అధికారులు ఏ సంబంధం లేనట్టు వ్యవహరించిన తీరు వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది గ్రామాల్లో సానిటేషన్ కరువైంది మండలంలో ఎంపీడీవో గారు అస్సలు ఉన్నారా? అనే సందేహానికి దారి తీస్తుంది పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో పర్యవేక్షణ లేదు బ్లీచింగ్ పౌడర్ లేదు దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అధిక వర్షాలతోటి జనం అల్లాడుతుంటే అన్ని ప్రభుత్వ శాఖలు యుద్ధ ప్రతిపాదికన సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాయి నర్సింహులపేట మండలంలో పంచాయతీరాజ్ శాఖను నడిపించాల్సిన ఎంపీడీవో గారు పట్టించుకోకపోవడం శోచనీయం కాబట్టి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులపై సంబంధిత జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి లేని ఎడల కెవిపిఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ చేసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు

## సర్వం వరదార్పణం.. బాధితుల వేదన వర్ణనాతీతం..





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 2(రిపోర్టర్ దామల్ల భాస్కర్):** మండలాలలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను పునరావస కేంద్రాలకు తరలిస్తున్నారు.జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పునరావస కల్పించి వారికి భరోసా ఇస్తున్న మండల అధికారులు ఒక్కో అడుగు ముందుకు పోతుంటే.. మునిగిన ఇళ్లు. కూలిన గోడలు.. మేటలతో పొలాలు తేలుతున్నాయి. మరికొన్నిచోట్ల గృహాలు మునిగి ఉండటంతో బాధితులు పునరావాస కేంద్రాల్లోనే తల దాచుకుంటున్నారు.ఖమ్మం జిల్లా లోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు రాకాసితండలో ఎక్కడ చూసినా హృదయ విదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. మూడు రోజులుగా ప్రాణాలు అరచేత పట్టుకుని ఉన్న బాధితులు ఇప్పుడు ఆస్తి, పంట నష్టంపై అంచనా వేసుకుంటున్నారు. పొలాలు, చెలకల్లో వేసిన మేటలు చూసి గుండెలు బాదుకుంటున్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది.చినుకు పడుతుంటే జనం వణికిపోతున్నారు. రోడ్లు బురదతో నిండి ఉండటంతో కాలు కదపలేని దుస్థితి.. కొన్ని చోట్ల ఇళ్ల గోడలు కూలాయి. ఇళ్లలో బియ్యం సంచులు నానిపోయాయి. గృహోపకరణాలు పాడయ్యాయి. ఒక్కో కుటుంబానికి సాగు పరంగా రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితులంటున్నారు. ఇళ్లు, గృహోపకరణాలు, వ్యవసాయ పరికరాలతో ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. తిరుమలాయపాలెం మండలం పరిధిలోని రాకాసి. ఆ గ్రామస్తులు ఇంకా భయంలోనే ఉన్నారు. నష్టపోయిన పంటలు, చనిపోయిన పశువులను చూసి గ్రామ జనం విలవిలలాడుతున్నారు. నడవడానికి వీలు లేకుండా రోడ్లు ఛిద్రమయ్యాయి. గాఢ నిద్రలో ఉన్న ఊరిని నీరు కబలించిన తీరు చూసిన ప్రతి ఒక్కరూ కంటితడి పెట్టుకుంటున్నారు. కొట్టుకుపోయిన పశువుల జాడ తెలియదు. సర్వం కోల్పోయి రోడ్డుపై నిలుచున్నారు. భవిష్యత్‌ను తలచుకుని దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్న గ్రామస్తులను ఓదార్చే సాహసం కూడా చేయలేని స్థితి నెలకొంది. **రూపురేఖలు కోల్పోయిన పొలాలు:** మండలంలోని రాకాసి తండాలో పొలాలు పూర్తిగా రూపులేకుండా పోయాయి. పత్తి, వరి కొట్టుకుపోయింది. పొలాల్లో మేటలను తొలగించాలంటే రూ.లక్షలు ఖర్చవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ యంత్రాలతో పూడికను తొలగిస్తే తప్ప పొలాలు కనిపించేలా లేవని కంటతడి పెట్టుకుంటున్నారు. ఈ ఏడాది అప్పుచేసి నాటిన పంటలు కోల్పోవడం ఒక ఎత్తయితే.. పొలాలు పనికిరాకుండా మారడం మరింత బాధాకరమని పేర్కొంటున్నారు. బ్యాంకులు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టుబడులు పెట్టాం అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు..ఎటుచూసినా వరద, బురద రైతులకు గుండెకోతను మిగిల్చింది. ఎటు చూసినా ఇసుక మేటలే.. పొలం గట్లు కనిపించకుండా పోయాయి. ఇక ఈఏడాది సాగు చేయడం కష్టంగానే కనిపిస్తోంది. .రాకాసి తండా లో మండలాధికారులు పర్యటించారు. ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న, ముంపు ప్రాంతాలు, బురద నీటిలో నడుస్తూ, బాధితుల వద్దకు చేరుకున్న .. బాధితులతో మాట్లాడి వారిని ఓదారుస్తున్నారు. వరద సహాయక, పునరావాస చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్ తహసిల్దార్ పివి రామకృష్ణ ఏవో సీతారామరెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ ఈపీఎం అలివేలు మంగ సీసీలు బండ్ల నాగేశ్వరరావు జైపాల్ వివోఎల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల ఏఎన్ఎం లు ఆర్ సీత జె నాగమణి జ్యోతి ఆశ కుమారి ఆశ శైలజ కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో వ్యాధులు సోకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉండాలి**



**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్2:** గౌరవ రాష్ట్ర మంత్రి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్లు మరియు సిబ్బంది తమ తమ కేంద్రాలలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ జి మురళీధర్ తెలియజేశారు.ఈ సమయంలో ఎవరికి కూడా సెలవులు మంజూరు చేయడం లేదని తెలిపారు.వరద మరియు ప్రకృతి వైపరీత్యాల వలన డయేరియా,డెంగీ,మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పేర్కొంటూ నెల్లికుదురు మండలము రావిర్యాల గ్రామంలోని పునరావాస కేంద్రంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును ఆయన సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ప్రతి ఒక్క జ్వరం కేసును గుర్తించి వారికి డెంగ్యూ మరియు మలేరియా ఆర్డిటి టెస్టులు చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే పూర్తి చికిత్సను అందించాలని, అంతేకాకుండా పాజిటివ్ వచ్చిన గృహాలను సందర్శించి పైరిత్రం స్ప్రే,యాంటీ లార్వెల్ మెజర్స్ ను తీసుకోవాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజలు ఈ కాలంలో కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే త్రాగటానికి ఉపయోగించాలని భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బును ఉపయోగించి చేతులు శుభ్రం చేసుకోవాలనిఅప్పుడే వండిన ఆహార పదార్థాల్ని తాజా ఆహారాన్ని మాత్రమే వినియోగించాలని తెలియజేశారు. వండిన ఆహార పదార్థాలపై,మంచినీటి పైన మూతలు తప్పనిసరిగా ఉవయోగించవలనిందిగా పేరుకొన్నారు. ఎవరైనా అనారోగ్యాన్ని గురైనట్లయితే సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గానీ లేదా పట్టణ ఆరోగ్య కేంద్రా న్ని సందర్శించి వైద్య సహాయాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇట్టి సందర్భనలో సంబందిత వైద్య సిబ్బంది ప్రజలు ఉన్నారు.



## ఖమ్మం చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**- మున్నేరు వరద ప్రభావిత కాలనీలను పరిశీలించి భాదితులతో మాట్లాడిన ముఖ్యమంత్రి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్2:**పోలేపల్లి రాజీవ్ గృహకల్ప కాలనీని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఖమ్మం పోలేపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి.మున్నేరు వరద మీ కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ కోసం 650 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాం. వరద వల్ల వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయారు. వరదలో నష్టపోయిన కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేయాలని ఆదేశిస్తున్న.నష్టపోయిన ప్రతి కుటుంబానికి తక్షణ సాయం కింద పదివేలు అందజేస్తాం.నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందజేస్తాం.భాదితులు ధైర్యంగా ఉండాలి... ప్రభుత్వం ఆదుకుంటుంది.

## వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి


**- మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేత- జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్2:** వరద బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మంత్రి సీతక్క కు వినతి పత్రం అందజేశారు. సోమవారం మండలం లోని రావిరాలకు వరద ముంపు ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన మంత్రి సీతక్క కు వినతి పత్రాన్ని అందజేశారు. తీవ్రంగా నష్టపోయినందున గ్రామస్తులను అన్ని విధాలుగా .తొలుత భారీ వర్షాలకు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడిన మాల మాదిగ బీసీ కాలనీ లలో కుటుంబాలు తీవ్ర నష్టపోయినట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన మంత్రి సీతక్క మాట్లాడుతూ. తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తీవ్ర వరదతో నేలమట్టమైన ఇండ్ల స్థానంలో వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇవ్వగా ,కొట్టుకపోయిన రోడ్ల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టి, శాశ్వత పనులకు శ్రీకారం చుట్టానున్నట్లు వెల్లడించారు. .ఈ కార్యక్రమంలో మాల మహానాడు నెల్లికుదురు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ మండల మీడియా ఇంచార్జ్ మండలి శ్రీకాంత్ గ్రామ అధ్యక్షులు అరె ఐలయ్య గార రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్సార్

**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్2:** పేదల గుండెల్లో వై ఎస్సార్ ఎప్పటికీ చిరస్మరణీయుడు గా నిలిచాడని గ్రామ శాఖ అధ్యక్షులు రత్న పురపు యాకయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా యాకయ్య వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ పేదల పెన్నిధి వైయస్సార్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వరి పెల్లిపూర్ణచందర్ ఓబీసీ మండల అధ్యక్షులు ఆకుల నరసయ్య యాదవ్ మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్ మండల నాయకులు హెచ్ మల్లేష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పెరుమాండ్ల సాగర్, గ్రామ ఉపాధ్యక్షులు హెచ్ రవి గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుల నాగన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరి పెల్లి మల్లయ్య డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు మామిడాల లోకేష్ రత్నపురం భద్రయ్య చంద్రు నాయక్ గార రామచందర్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.



# పీఏసీఎస్‌లో స్పెల్లింగ్ మిస్టేక్స్

- ఆధార్ కాకుండా ఇష్టారాజ్యంగా డాటా ఎంట్రీ
- సిబ్బంది నిర్లక్ష్యంతో రుణమాఫీకి దూరంగా రైతులు
- ఏఓ కార్యాలయం నుంచి బ్యాంకుకు ప్రదక్షిణలు




**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్2:**సిబ్బంది చేసిన నిర్లక్ష్యంతో వందలాది మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేదు.. కంప్యూటర్ లో ఆధార్ కార్డు ప్రకారం పేరు, చిరునామా, ఇతర వివరాలు నమోదు చేయడంలో అశ్రద్ధ చేయడంతో ఇప్పుడు 'డాటా నాట్ ఫౌండ్ ' అని వస్తుంది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అటు మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి, ఇటు రుణం తీసుకున్న బ్యాంకుకు పరుగులు పెడుతున్నారు. రుణమాఫీకి నోచుకోని రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలపడంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తప్పుడు సమాచారం నమోదు చేసినట్లు తెలియవచ్చింది. ఉదాహరణకు: ఇస్లావత్ తండాకు చెందిన ఓ రైతు ఇంటి పేరును ఎస్లావత్ గా నమోదు చేశారు. ఆధార్ కార్డు ప్రకారం ఈశ్లవత్ అని ఉంటే ఇస్లవత్ అని కంప్యూటర్ లో నమోదు చేశారు. దీంతో సంబంధిత రైతుల పేర్లు గల్లంతు అయ్యాయి. 2020-23 మధ్య అనేక మంది రైతులు పర్వతగిరి పీఏసీఎస్ లో రుణం తీసుకున్న ప్రభుత్వం కల్పించిన రుణమాఫీకి అర్హత కోల్పోయారు. అసలు పేరు మంగి అయితే మాంగంమ గా, సునీత అయితే సినిత గా పేర్లు మార్చడంతో ఇలా ఎంతో మంది రైతులకు రుణమాఫీ వర్తించకుండా పోయింది. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని, అధికారులే గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరణ చేస్తారని ప్రభుత్వం ప్రకటించినా అది ఆచరణలో కనబడడం లేదు. విసిగి వేసారిన రైతులు కార్యాలయంలో సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు అన్నదాతలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ కార్డు డాటాను పరిగణనలోకి తీసుకుని తప్పుడు వివరాలు నమోదు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# భారీ వర్షాలతో నష్టపోయిన వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

- ప్రజాసంఘాల నాయకుల విజ్ఞప్తి



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్2:** గత రెండు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం వెంటనే గుర్తించి తక్షణమే బాధితులను ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ రోజున వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాలతో ఇల్లు కూలిపోయిన వారిని పంట నష్టపోయిన రైతులను వరదలో కొట్టుకపోయి మృతి చెందిన వారి కుటుంబాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విపత్తు సహాయం అందజేసి ఆదుకునే విధంగా యుద్ధ ప్రతిపాదికంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు వరద ముప్పు ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా భారీ వర్షాలు కురుస్తున్న దృశ్య ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు వర్షాల కారణంగా ప్రజలకు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వము గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు కంజర్ల మహేష్ ప్రజా సంఘాల నాయకులు చెన్నయ్య పాల్గొన్నారు

# పక్కృతి విపత్తులో ప్రజలు స్వీయ రక్షణ పాటించాలి

- భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- నష్ట పోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది
- తెగిన పోయిన చెరువులకు తక్షణ మరమ్మతులు చేపడతాం
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్2:** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి ప్రజలు స్వీయ రక్షణ పాటించాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ,గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.సోమవారం మండలంలోని రాజులకొత్తపల్లి, ఆలేరు,రావిరాల గ్రామాలలో ఇటీవలి భారీ వర్షాలకు చెరువులకు పడిన గండ్లను,వరద ప్రాంతాలను నష్టంపై మంత్రి అనసూయసీతక్క ,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ ,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , ఎస్పీ సుధీర్ రాం కేకన్ లు పర్యటించారు.ఈ సందర్భంగా అనసూయ సీతక్క,బలరాం నాయక్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడ వలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని వెల్లడించారు.జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చినసమస్యలనువెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు, గండ్లు పడిన చెరువులకు తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.వరద ల్లో నష్టపోయినప్రతికుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అధైర్య, పడకూడ దన్నారు. నష్ట పోయిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. ఈపర్యటనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) డేవిడ్, ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ కోడి చింతల రాజు,ఎంపీడీఓ బాలరాజు డీఎస్పీ సురేష్.ఎస్సైచిర్ర రమేష్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ,జిల్లా బ్లాక్ కాంగ్రెస్స్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి, నాయకులు రాచ వెంకట్ రెడ్డి బండపల్లి కృష్ణ కత్తులకృష్ణమూర్తిగోరంట్లరవీందర్.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్2:** తొర్రూరు పట్టణ కేంద్రంలో ని ఎమ్ఆర్ఆర్ అశ్విని థియేటర్ లో పవన్ కల్యాన్ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఘనంగా జరుపుకున్నారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గబ్బర్ సింగ్ సినిమా రీ రీలీజ్ చేయడం తో భారీగా అభిమానులు సినిమా వీక్షించడానికి వచ్చారు థియేటర్ పరిసరాలు కోలాహలం గా అభిమానుల సందడి తో పవన్ నామస్మరణ తో మారుమోగింది ఈ కార్యక్రమంలో గౌ అధ్యక్షులు సయ్యద్ పాషా,డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ మాలిక్,పట్టణ అధ్యక్షులు రాయిశెట్టి రాజశేఖర్,జక్కుల శంకర్,సంతోష్,పల్లెర్ల రమేష్,సిరిపాటి ముకేశ్,గట్ల సతీష్,గడిపెల్లి సంతోష్,బానోత్ భిక్షపతి,ప్రవీణ్,సుల్తాన్ భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**తొలి అక్షరం/కోరుట్ల సెప్టెంబర్ 2:** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ భారీ వర్షాల కారణంగా పలు వార్డులలో పారిశుధ్య పనులను పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ వెంకట్రావు పేట చెరువు మత్తడి నుండి వచ్చే వర్షపు నీరు విస్డం స్కూల్ వెనుక భాగం ఉపకాల్వ ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని పరిశీలించి అక్కడి ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినారు జెసిబి ద్వారా పెద్ద నాళాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని తెలిపినారు వర్షపు నీరు నిలవకుండా కచ్చనాళాలు తీసి బయటకు పంపుతున్నామని తెలిపారు రోడ్లపైన గాని మురికి కాలువలలో గాని వర్షపు నీరు ఆగి ఉన్నచో వెంటనే తీసివేయించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశం చినారు 12వ వార్డులో పెద్ద నాళాలను వర్షపు నీరు వెళ్లటాన్ని పరిశీలించారు సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ కృష్ణ లింబయ్య పాల్గొన్నారు

# మంథనిలో ఆంధ్రా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/మంథని,సెప్టెంబర్ 2:** మంథని పట్టణంలో ఆంధ్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంథని పట్టణ ఇంచార్జ్ మాయ రమేష్ ఆధ్వర్యంలో వారి అభిమానులు అంబేద్కర్ చౌక్ లో బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసి సంబరాలు అంబరాన్ని అంటే లాగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చెన్నూరు నియోజకవర్గ నాయకులు అసధి సురేష్, సిద్ది కిరణ్, మెరుగు సునీల్, కాసు రంజిత్,దామోదర్,కాసు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య



**తొలి అక్షరం/భూపాల్ పల్లి,2** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కొడారి శ్రీకాంత్ అనే యువకుడు సోమవారం ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ పరిధిలోని బిజిగిరి షరీఫ్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మొగుళ్లపల్లి మండలంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.. వివరాలు తెలియాల్సి ఉంది.

# జగిత్యాల జిల్లాలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/జగిత్యాల,2** సోమవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మరియు బీసీ యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు మానేరు రవిచంద్ర, ఆడెపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా అప్రంతంగా ఉండాలి

**తొలి అక్షరం/కోరుట్ల, సెప్టెంబర్ 2:** ఇబ్రహీంపట్నం మండలంలోని, ఎర్దండి. కోమటి కొండాపూర్. మూలరాంపూర్ గ్రామాల్లోని గోదావరి నది,పరివాహక. ప్రాంతాలను, చెరువులు వాగుల కుంటలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ. అశోక్ కుమార్



# వివిధ పార్టీలను వీడి బిజెపి పార్టీలో చేరిన యువకులు నాయకులు

- రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే ఎక్కువ ప్రాధాన్యత: రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్2:**భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు కాత్తరబాజి చిరంజీవి ఆధ్వర్యంలో స్వామి రావుపల్లి గ్రామం మరియు జాఫర్ పల్లి గ్రామలకి చెందిన వివిధ పార్టీ నాయకులు కె .ప్రణయ్, అంబరగొండా రాజు,జమలాపురం నరేష్ మరియు జాఫర్ పల్లి గ్రామం నుండి తప్పేర్ల రాంచరణ్, అజయ్, శ్రావణ్,మంచర్ల రాకేష్,దాసరి రాంప్రసాద్,తప్పేర్ల వరప్రసాద్, మార్ల నాగరాజు,దాసరి స్నేహిత్, తప్పెట్ల శరత్ మరియు తదితరుల కు భారతీయ జనతా పార్టీ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి రాణాప్రతాప్.రెడ్డి మాట్లాడుతూ..రాబోవు సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్,సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి,మెజార్టీ గ్రామాలను కైవసంచేసుకుంటామని తెలియజేసారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2:** 9న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను నగరం మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తిచేయాలన్నారు. సెప్టెంబర్ 9 నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.







# నీలాంటి నాయకుడు ప్రజలకు అవసరం

**- తమ్ముడికి అన్న చిరంజీవి జన్మదిన శుభాకాంక్షలు**

**- మైలురాళ్లు దాటాలని కోరుకుంటున్నట్లు బాబు విషెస్**




ప్రజలకు ఈరోజుల్లో పవన్‌కల్యాణ్ లాంటి నాయకుడు కావాలని చిరంజీవి అన్నారు. నేడు పవన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓ ప్రత్యేక ఫొటోను షేర్ చేశారు. మా పవర్ స్టార్‌కు శుభాకాంక్షలు.. బాబాయ్ పుట్టినరోజున అబ్బాయ్ విషెస్..'కల్యాణ్ బాబు.. ప్రతీ సంవత్సరం నీకు పుట్టినరోజు వస్తుంటుంది. కానీ, ఈ పుట్టినరోజు మరీ ప్రత్యేకం. ఆంధ్ర ప్రజానీకానికి కావలసిన సమయంలో కావాల్సిన నాయకుడు వాళ్ల జీవితంలో పెను మార్పులు తీసుకురావడానికి వాళ్ల ఇంటి పెద్ద బిడ్డగా వచ్చాడు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిలకడ, నిబద్ధత కలిగిన ఒక నాయకుడిగా నిన్ను వాళ్ల జీవితాల్లోకి ఆహ్వానించారు. గుండెల్లో స్థానం ఇచ్చారు. అది సుస్థిరం. ఈ రోజుల్లో నీలాంటి నాయకుడు కావాలి, రావాలి. అద్భుతాలు జరగాలి. అది నువ్వు మాత్రమే చేయగలవు, చేస్తావనే నమ్మకం నాతో పాటు ఆంధ్ర ప్రజలందరికీ ఉంది. పుట్టిన రోజు శుభాకాంక్షలు. దీర్ఘాయుష్మాన్ భవ!' అని చిరంజీవి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పవన్‌కల్యాణ్‌కు విషెస్ తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా మరెన్నో మైలురాళ్లు దాటాలని ఆకాంక్షిస్తున్నా. చలనచిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ


**- సినీ రాజకీయ ప్రముఖుల అభినందనలు**

**- డిప్యూటి సిఎం అంటూ అల్లు అర్జున్ విషెస్**



నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఇందులోభాగంగా నటుడు అల్లు అర్జున్ తాజాగా విషెస్ తెలుపుతూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే పవర్‌స్టార్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జన హృదయ నేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకంక్షలని దర్శకేందరుడు రాఘవేంద్రరావు తెలిపారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మీకున్న అంకితభావం, పట్టుదల అభినందనీయం. మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గొప్ప స్నేహశీలిగా, మానవతావాదిగా ప్రజాసేవలో నిమగ్నమైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ నటుడిగా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిన మీ ప్రస్థానం ఒక అధ్యాయం. రాజకీయ ప్రయాణంలో మీ సహనం, పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో మీరు వేసిన అడుగులు చరిత్రాత్మకం. ప్రజా నాయకుడిగా మీరు మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నారు. 'సంకల్పమే బలం, జనహితమే ధ్యేయంగా.. జన సంక్షేమం కోసం తపిస్తున్న జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామి కృపతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లురో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వన్ అండ్ ఓన్లీ పవర్‌స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని.. ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నా. వినయం, అంకితభావంతో మీరు భారీ విజయాన్ని అందుకున్నారు. ఇలాగే ప్రజల కోసం సేవ చేయాలని కోరుకుంటున్నానని నిర్మాత బన్నీ వాస్ అన్నారు. ఈ పుట్టినరోజు నాకు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే జెండా పట్టిన జనసైనికులకు, నమ్మి నడిచిన నాయకులకు, నువ్వు వస్తే మార్పు తెస్తావ్ అని ఎదురుచూసే నాలాంటి ఎంతోమందికి మర్చిపోలేని బహుమానం ఇచ్చిన ఏడాది కాబట్టి. ఉన్నత విలువలున్న వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా చేసుకుంటున్న మొదటి పుట్టినరోజు కాబట్టి మరీ ప్రత్యేకం. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లు జనసేనాని అంటూ అన్న నాగబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్.. ఎంతోమందిలో స్ఫూర్తి నింపిన నాయకుడు.. ఎన్నో లక్షల మంది ఆశాకిరణం.. గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హ్యాపీ బర్త్‌డే కోట్లాది మంది ప్రేమ, ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు మెహర్ రమేశ్ ప్రకటించారు. ఇతడే మన కల్యాణ్ నుండి ఈయనే మన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరకూ ఎదిగిన మీ చరిత్ర అనితర సాధ్యం ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మీ తీరు ఆచరణీయం. అన్నయ్యకు తమ్ముడిగా మొదలై లక్షలాది తమ్ముళ్ళకి అన్నయ్యగా మారిన మీరు ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇంకా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి. కథానాయకుడిగా గెలిచి ప్రజల నాయకుడిగా నిలిచిన మీ జీవితం స్ఫూర్తి దాయకం. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ అని ఎస్‌కెఎన్ అన్నారు.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్ చిత్రం విశ్వం




టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ నటిస్తోన్న చిత్రం విశ్వం శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తోంది. కొన్ని రోజుల క్రితం జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేయగా.. ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది. మళ్లీ చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్‌ను టీజర్ రూపంలో అందించింది శ్రీను వైట్ల టీం. విశ్వం టీజర్‌ను మంగళవారం సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ స్టైలిష్ లుక్ షేర్ చేశారు. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి తెరకెక్కిస్తున్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ ఫస్ట్ స్ట్రైక్‌లో గోపీచంద్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ సారి గోపీచంద్ ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇది. ఇక ఫస్ట్ స్ట్రైక్‌లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ సాగే టైటిల్ ట్రాక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

# నా సినిమాపై సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ

**- అసహనం వ్యక్తం చేసిన కంగనా రనౌత్**



కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఎమర్జెన్సీ'ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా మరోసారి వారం రోజులు వెనక్కి వెళ్లింది. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం మరికొన్ని రోజులు ఆలస్యం కానుంది. ఈ సినిమాపై సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై కంగనా స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అసహనం వ్యక్తంచేశారు. 'నా సినిమాపై కూడా ఎర్జెన్సీ విధించారు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి. నేను నిరాశకు గురయ్యాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక సెన్సార్ బోర్డ్‌ను విమర్శిస్తూ.. ఓటీటీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని చట్టం ఏంటంటే.. ఓటీటీలో అయితే ఎటువంటి సెన్సార్ ఉండదు. అనూహ్యమైన హింసను, అశ్లీలతను ప్రదర్శించవచ్చు. రాజకీయంగా పలుకుబడి ఉంటే నిజజీవిత సంఘటనలను కూడా వక్రీకరించి సినిమాలు తీయొచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛలో కొంచెం కూడా మాలాంటి వాళ్లకు ఉండదు. అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మాకు అనుమతి ఉండదు. కొన్ని చిత్రాలు తీయడానికి మనలో కొంతమందికి మాత్రమే సెన్సార్‌షిప్ ఉంది. ఇది అన్యాయం' అని పేర్కొన్నారు. తాను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సెన్సార్‌బోర్డ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తాను కోర్టులో పోరాడటానికైనా సిద్ధమేనన్నారు.

# కిచ్చా సుదీప్‌తో హనుమాన్ మేకర్స్ చిత్రం

హనుమాన్'తో భారీ విజయం అందుకొంది ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ. తాజాగా ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. కిచ్చా సుదీప్ హీరోగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ మేరకు సోమవారం సుదీప్ పుట్టినరోజును పురస్కరించుకొని సినిమా విశేషాలను వెల్లడించారు. 'విక్రాంత్ రోణ' ఫేమ్ అనూప్ భండారీ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రానికి 'బిల్లారంగా భాషా -ఫస్ట్ బ్లడ్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈమేరకు కాన్సెప్ట్ వీడియో షేర్ చేశారు నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్య. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.



# హే ఆడియెన్స్.. స్వాగ్ విడుదల తేదీపై శ్రీవిష్ణు క్లారిటీ



కథను నమ్మి సినిమాలు చేసే యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శ్రీ విష్ణు. ఈ ఏడాది ఓ భీమ్ బుష్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇప్పుడు స్వాగ్ సినిమాతో వినోదాన్ని పంచేందుకు రెడీ అవుతున్నాడు.హసిత్ గోలి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో పెళ్లి చూపులు ఫేం రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. వింజామర వంశపు రాణి రుక్మిణి దేవిగా నటిస్తోంది రీతూవర్మ . ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌లో రాజసం ఉట్టిపడే రాయల్ లుక్‌లో కనిపిస్తూ సందడి చేస్తోంది. తాజాగా విడుదల తేదీని రేపు సాయంత్రం 5:35 గంటలకు ప్రకటించబోతున్నట్టు తెలియజేస్తూ వీడియోను అందరితో షేర్ చేసుకున్నాడు శ్రీవిష్ణు.స్వాగ్‌లో దక్షా నగార్కర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. స్వాగ్ ప్రపంచానికి మరింత రాజసం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన దక్షా నగార్కర్ లుక్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన పాపులర్ సింగ్ బాబా సెహెగల్ పాడిన సింగరో సింగ సాంగ్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథ నేపథ్యంలో కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వివేక్ సాగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఆ సినిమాలో నటించలేదని రెండు నెలలు ఏడ్చాను : విక్రమ్

తమిళ స్టార్ నటుడు విక్రమ్ ప్రస్తుతం తంగలాన్ సక్సెస్‌తో ఫుల్ ఎంజాయ్ చేస్తున్నాడు. అప్పుడెప్పుడో అపరిచితుడు తర్వాత ఆ రేంజ్‌లో విక్రమ్‌కు హిట్ వచ్చిందంటే తంగలాన్ అనే చెప్పాలి. అయితే ఈ సినిమా సక్సెస్ మీట్‌లో భాగంగా తన ఫేవరేట్ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయలేదని రెండు నెలలు ఏడ్చినట్లు తెలిపాడు.మణిరత్నం అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఫిల్మ్ మేకింగ్ నచ్చడంతో ఆయన తీసిన సినిమాలన్నీ చూశాను. అయితే నా కెరీర్ మొదట్లో మణిరత్నంతో ఒక్క సినిమా అయిన చేయాలి అనుకున్న. అన్నట్లుగానే బొంబాయి ఆఫర్ వచ్చింది.



# నా నెక్ట్స్ సినిమాకు పిల్లలు దూరంగా ఉండాలి.. నాని కామెంట్స్ వైరల్



టాలీవుడ్ యాక్టర్ నాని నటించిన తాజా చిత్రం సరిపోదా శనివారం వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఆగస్టు 29న గ్రాండ్‌గా విడుదల కాగా.. పాజిటివ్ టాక్‌తో సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతోంది. నాని అభిమానులకు కావాల్సిన వినోదాన్ని పంచుతోంది. ప్రత్యేకించి ఎస్‌జే సూర్య కామిక్ టైమింగ్‌ను మూవీ లవర్స్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.కాగా ఓ ఇంటర్వ్యూలో నాని చెప్పిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచుతోంది. దసరా చిత్రంలో తలలు నరికే సన్నివేశాలు ఉన్నందున పిల్లలను సినిమాకి తీసుకెళ్లవచ్చా అని ఆలోచించా. సరిపోదా శనివారం సినిమాకు అలాంటి సమస్యే లేదు. ఇందులో హింస ఉంది కానీ అది అందరూ చూసేలా ఉంటుంది. కానీ నా తదుపరి చిత్రానికి మాత్రం పిల్లలు దూరంగా ఉండాలి.ఇది చాలా ఇంటెన్స్‌గా ఉండబోతుందంటూ చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ నెట్టింట రౌండప్ చేస్తుండగా.. ఇంతకీ నాని చెప్పింది శ్రీకాంత్ ఓదెల సినిమా గురించా..? శైలేష్ కొలను మూవీ గురించా.. అంటూ తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మొత్తానికి తాను నటిస్తున్న తర్వాత సినిమాలో దసరాను మించిన వయొలెన్స్ ఉండబోతుందని చెప్పకనే చెప్పి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు నాని.